నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 258 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 7 శనివారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

**గడ్డమీది భరత్ గౌడ్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ ఓబిసి డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(నగర నిజం):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ గడ్డమీది భరత్ గౌడ్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శ్రీనివాస్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ మహెూన్నతమైన వ్యక్తి అని పేద బడుగు బలహీనులకు రాజ్యాంగపరంగా అనేక చట్టాలను తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై పోరాడుదాం.

**ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్.**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,( నగర నిజం): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని లాస్ట్ బస్ స్టాప్ వద్ద అంబేద్కర్ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుట కోసం భారతదేశంలోని బడుగు బలహీన వర్గాల కు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు భారత పౌరులకు స్వాతంత్ర పలాలు అందరికీ అందాలని చక్కని రాజ్యాంగాన్ని అందజేశారు భారత రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి మనువాదులు ప్రయత్నిస్తున్నారని భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కోరారు భారతదేశ లో ని ప్రతి పౌరునికి స్వాతంత్ర పలాలు అందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్. రవీందర్. శ్రీనివాస చారి. భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత.

**హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్.**




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6, ( నగర నిజం): హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం దాతల సహకారంతో వైద్య విద్యార్థి బత్తుల లోకేష్ అనే వైద్య విద్యార్థి సురభి మెడికల్ కాలేజీ, సిద్దిపేట్ లో ఎం బీ బీ ఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థికి పదివేల రూపాయలను. ఆర్థిక సాయాన్ని అందజేశారు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్. ఈ సందర్భంగా మూడే రవి నాయక్ మాట్లాడుతూ దాత ఎర్ర అనూష. అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వారి సహకారంతో వైద్య విద్యార్థి లోకేష్ కి తను గత సంవత్సరం నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తను ఒక సామాజిక బాధ్యతగా ఈ సంవత్సరము కూడా పదివేల రూపాయలు సహాయం చేశారు. రాబోయే రోజుల్లో లోకేష్ కి విద్యాబాసం పూర్తి అయ్యేంతవరకు ఆర్థిక సహాయాన్ని కొనసాగిస్తామని దాత అనూష. తెలిపారు. ఈ కార్యక్రమంలో. వైనాల పవన్, కరుణాకర్ విజయ్, మహేష్ లు పాల్గొన్నారు.ం

## ప్రపంచ మేధావి అంబేద్కర్ సేవలు మరువలేనివి.



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6, (నగర నిజం): హెచ్.ఎ.ల్ ఎస్సీఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని పురస్కరించుకొని హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్.ఎ.ల్ జనరల్ మేనేజర్ రామ్మోహన్ రావు,యస్.ల్.ఆర్. డి.సి జనరల్ మేనేజర్ ప్రభుల్ మజూందర్, ముఖ్య అతిధిలు గా పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ మహెూన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహానీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. రాజ్యాంగాన్ని కాపుడుకోవాల్సిన భాధ్యత అందరి పై వున్నదని ఈరోజు భారత దేశంలో ప్రశాంతంగా నివసిస్తున్నాం అంటే అది బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ద్వారానే అందరం అనేక హక్కుల పొందుతున్నమని వారు తెలిపారు.నేడు ప్రపంచ దేశాలలో అయన జయంతి వర్ధంతులు ఘనంగా నిర్వహిస్తున్నారు అని వారు దేశానికి చేసిన సేవలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమం లో చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ,సీడీ నగేష్,డీజీమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రావుట్, చీఫ్ మేనేజర్ హెచ్.ఆర్ ప్రహ్లాద్, రికగ్నై స్డ్ యూనియన్ అధ్యక్షులు వెంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాసబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు,అన్వర్ చంద్రావునాయక్, సిబ్గతుల్లాహ్, వెంకటపతి, షకూర్,కుతాడి కృష్ణా,బాబీ,వెంకటేష్,నాగార్జున,కార్మిక్ సంఘ్ నాయకులు వెంగలరావ్, సుబ్బయ్య,శ్రీధర్, జీవన్,నాగేశ్వరావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్,కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు శశి,చూడమన్, మాజీ అధ్యక్షులు వై.భాస్కర్ రావు,ఓబీసీ నాయకులు చలం,జోగారావు,సాయి, ప్రవీణ్,జయంతి, విజయశ్రీ,ధనుజయ్,కోటేశ్వరరావు క్రాంతి,అనిత, మహేందర్, ఈశ్వర్, కృష్ణబాబు,శ్రీనివాస్,గడ్డం రమేష్,,పురుషోత్తం,సుదర్శన్, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం పూర్తయిన తూప్రాన్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం

**పూర్తికాని తూప్రాన్ డివిజనల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం**
**కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి:**
**కొన్ని నెలల్లో పూర్తవుతుంది : తూప్రాన్ ఆర్ డి వై జై చంద్రారెడ్డి.**



మెదక్ బ్యూరో /నగర నిజం తూప్రాన్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం 90% పనులు పూర్తయినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇప్పటివరకు పని పూర్తి కాకపోవడం పై కాంట్రాక్టర్ పై ప్రజలు ప్రజా సంఘాలు కాంట్రాక్టర్ పై దుమ్మెత్తి పోస్తున్నాయి. ఆర్డీవో జై చంద్ర రెడ్డిని వివరణ కోరగా కొన్ని నెలల్లో పూర్తి అవుతుందని గత ప్రభుత్వంలో గజ్వేల్ గడ కార్యాలయం ఉండేదని , దానిద్వారా కొంతమేర ఫండ్ రిలీజ్ కావడం జరిగిందని, ఇప్పుడు పంచాయతీ రాజ్ కార్యాలయానికి అటాచ్ చేయడం జరిగిందని కొన్ని నెలలు లో పూర్తవుతుందని ఆర్ డి ఓ జై చంద్ర రెడ్డి మీడియాతో తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్, మంత్రి చొరవ తీసుకొని ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని పూర్తి చేయాలని, తూప్రాన్ డివిజనల్,తాసిల్దార్ కార్యాలయంలో వసతులు లేకపోవడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎస్ టి ఓ కార్యాలయం ఇరిగేషన్ తదితర శాఖ కార్యాలయాలు ప్రైవేట్ గా నడుస్తున్నాయి ప్రతిఘటన పూర్తి చేస్తే అన్ని ఒకే దగ్గర ఉంటాయని మీడియాతో తెలిపారు.


## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన హడక్ కమిటీ సభ్యుడు ఎల్బీనగర్, బి.యన్.రెడ్డి టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ నాయకులు



హైదరాబాద్ / నగరనిజం : ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మల్కాజిగిరి పార్లమెంట్ హడక్ కమిటీ సభ్యుడు ఎల్బీనగర్ బి.యన్.రెడ్డి నగర్ టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది .ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాజేష్, మహేష్ , ప్రవీణ్ , బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ నాయకులు తదితరలు పాల్గొనడం జరిగింది.

## అన్నదాత నర్సింహా యాదవ్‌కు ఘనంగా సన్మానం

**నర్సింహా యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్**



రాజేంద్రనగర్, డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని రాల్లగూడ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహించిన నర్సింహా యాదవ్ కు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ మేరకు నర్సింహా యాదవ్ దంపతులకు స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ శాలువా కప్పి మెమెంటోను బహుకరించి ఘనంగా సన్మానించారు. శుక్రవారం నాడు విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నేత నర్సింహా యాదవ్ దంపతులు వేడుకకు హాజరైన భక్తులకు సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించారు. ఈ నేపథ్యంలో అన్నదాత నర్సింహా యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించడంతో పాటు వారికి వేద పండితుల చేత ఆశీర్వచనాలు అందజేశారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవానికి తరలివచ్చిన అశేష భక్త జనానికి నర్సింహా యాదవ్ దంపతులు అన్నదానం నిర్వహించడం పట్ల కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. నర్సింహా యాదవ్ కుటుంబానికి పోచమ్మ తల్లి ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ & హ్యాండీక్రాఫ్ట్ మేళా
ఎగ్జిబిషన్ & సేల్
కొన్ని రోజులు మాత్రమే
మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, లక్నోచికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యూవెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి టాయ్స్ మరియు మరెన్నో
వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్
గణేష్ టెంపుల్ దగ్గర, రైతుబజార్ రోడ్, వనస్థలిపురం
Contact: 9533142271
ప్రవేశం: ఉచితం
All Debit & Credit Cards Accepted

# -21వ శతాబ్దం భారతదేశానిదే -
# ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి





**శంషాబాద్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఐసిపఐటిపిఆర్ 2024 అంతర్జాతీయ సదస్సును ప్రారంభించిన ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి**

**మూడు రోజులపాటు కొనసాగనున్న సదస్సు కు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి తరలిరానున్న నిపుణులు**

**ఇంజనీరింగ్ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని ప్రకటించిన బాలకృష్ణారెడ్డి**

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):20వ శతాబ్దం ప్రపంచ దేశాలదైతే 21వ శతాబ్దం భారతదేశానిదని ప్రకటించారు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా ఇస్రో సాధించిన చారిత్రక విజయాల నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇప్పుడు భారతదేశం వైపు తొంగి చూస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు భారత దేశంలో ఇంజనీరింగ్ చదువుతున్న యువతకు బంగారు భవిష్యత్తు ఉండబోతుందని చైర్మన్ బాలకృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కాచారం వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా తలపెట్టిన ఐసిఏటిపిఆర్ 2024 అంతర్జాతీయ సదస్సుకు శుక్రవారం నాడు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. డిసెంబర్ 6వ తేదీ నుండి 8 వరకు మూడు రోజులపాటు కొనసాగనున్న అంతర్జాతీయ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన నిపుణులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి.... వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మూడు రోజులపాటు కొనసాగనున్న అంతర్జాతీయ సదస్సులో ఆరోగ్యం, ఇన్సూరెన్స్, సైబర్ క్రైమ్ వంటి అనేక అంశాలపై ఈ సెమినార్ లో అధ్యయనం చేయనున్నారని వెల్లడించారు.శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పెను మార్పులు దేశానికి సవాలుగా మారాయని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా భారతదేశం ప్రపంచ దేశాలకు ధీటుగా ఎదుగుతోందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి లేనంతగా భారతదేశానికి యువ మానవ వనరులు సమృద్ధిగా ఉన్నాయని, అందువల్ల ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా ఇస్రో ఇప్పటికీ అనేక చారిత్రక విజయాలు నమోదు చేసిందని ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో 20వ శతాబ్దం ప్రపంచ దేశాలైన అమెరికా, చైనా, రష్యాకు సొంతమైతే 21వ శతాబ్దం భారతదేశానిదని ఆయన విశ్వాసం ప్రకటించారు.రాబోయే పదేళ్ల లో భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా ఎదగడం ఖాయమని ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు భారతదేశం లో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉండబోతుందని ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో యువత శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకొని లక్ష్యాలను సాధించాలని బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

**పరిశోధనల వైపు దృష్టిసారించాలి - జేఎన్టీయూ ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్**

భారతదేశంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జేఎన్టీయూ ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. యువత ఉన్నత చదువులు చదవడం ఎంత ముఖ్యమో పరిజ్ఞానం (స్కిల్) కలిగి ఉండడం అంతకన్నా ముఖ్యమని చెప్పారు. మరోవైపు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా యువత పరిశోధనల వైపు దృష్టి సారించాలని టెక్నాలజీ డెలివరీ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ కార్తీక్ అయాల్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

**పరిశోధనలతో మేధావిగా ఎదగాలి - వర్ధమాన్ కళాశాల చైర్మన్ విజయేందర్ రెడ్డి**

సాంకేతిక విద్యలు అభ్యసిస్తున్న విద్యార్థులు కేవలం చదువుపైనే శ్రద్ధ చూపకుండా పరిశోధనల వైపు దృష్టి సారించాలని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ టి.విజయేందర్ రెడ్డి సూచించారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉన్నందున విద్యార్థి దశలో యువత తప్పటడుగులు వేయరాదని దిశా నిర్దేశం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించి అంతర్జాతీయ సదస్సుకు వర్ధమాన ఇంజనీరింగ్ కళాశాల వేదిక కావడం ఆనందంగా ఉందని విజయేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఐఇఇఇ చైర్మన్ వై.విజయలత, శంషాబాద్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ జె.వి.ఆర్ రవీంద్ర, మన్మోహన్ రెడ్డి, వినయ్ రెడ్డి తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శివకుమార్ గెలుపు



**మన్సూరాబాద్, డిసెంబరు 6, (నగర నిజం): యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల ఎన్నికల్లో భాగంగా బుధవారం వెల్లడించిన ఫలితాల్లో ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కె.శివకుమార్ ఎన్నిక య్యారు. శివకుమార్ మాట్లాడుతూ.... నియోజకవర్గంలో యువతను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. తన ఎన్ని కకు సహకరించిన ఓటర్లకు, పార్టీ పెద్దలకు శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.**

# వైభవంగా శ్రీశ్రీశ్రీ గజ్జలమ్మ దేవత దేవాలయం కడప ముహూర్తం

**ఘనంగా పూజలు**



నారాయణపేట, డిసెంబర్ 6,( నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గజ్జలమ్మ దేవత దేవాలయం పున నిర్మాణం ఏర్పాటుకై శుక్రవారం కడప ముహూర్తం భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ గజ్జలమ్మ దేవతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో మరికల్ మండల మత్స్య కార్మిక సంఘంఅధ్యక్షులు కానుగంటి నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులుజంగిడి శ్రీనివాసులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగొంది వీరన్న, నాయకులు హరీష్ కుమార్, మరికల్ పట్టణ మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు, మరికల్ యువకమండలి అధ్యక్షులు రవి కిరణ్, బి సతీష్ కుమార్,కృష్ణారెడ్డి రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, టంకరి శ్రీనివాసులు, పెంట మీద నర్సింలు, పెంట మీద రాఘవేంద్ర, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన శ్రీ బీరప్ప స్వామి దేవత ప్రతిష్ఠాపన మహోత్సవం

**వివిధ గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చిన బీరప్ప భక్తులు**

**శివశ్రీ పరమేష్ శాస్త్రి ఆధ్వర్యంలో మూడురోజులు ప్రత్యేక పూజలు**










డిసెంబర్ 06,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో నూతనంగా శ్రీ బీరప్పస్వామి దేవాలయం నిర్మించారు.కావున బుధవారం, గురువారం,శుక్రవారం శ్రీ బీరప్ప దేవత ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శివశ్రీ పరమేశ్వర్ శాస్త్రి,శివశ్రీ వీరేష్ శాస్త్రి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు గోపుజ,యాగశాల ప్రవేశం, లక్ష్మీగణపతి హోమం,రుద్ర హోమం,దేవిహోమం,వేద పారాయణం, సుప్రభాతం,పూర్ణాహుతి లాంటి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా శ్రీ బీరప్ప స్వామి,శివలింగం,నంది,గణపతి, సుబ్రహ్మణ్య, దేవత విగ్రహాలను ప్రతిష్టించారు.ప్రతిష్టాపన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు మూడు రోజులపాటు అన్నదానం చేశారు.మూడవరోజు శుక్రవారం దేవత విగ్రహాలను ప్రతిష్టించి,ద్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు.





**మోమిన్‌పేట్ మండల్ వెల్చాల్ విలేజ్ (నగరనిజం) డిసెంబర్ 6: వెల్చాల్ విలేజ్ మాచర్ల మధుకర్ రెడ్డి నేతృత్వంలో అంబేద్కర్ వర్ధంతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పగుచ్చాలను ఆవిష్కరించారు ఆయనతో పాటు తదితరులు పాల్గొన్నారు అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగ విధి విధానాలను యువతి యువకులు అనుసరించాలని కోరారు.**

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



నారాయణపేట,డిసెంబర్ 6, ( నగర నిజం ): నారాయణపేట జిల్లా లో ని మరికల్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురస్కరించుకొని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్టెం అభిజే రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సూర్యమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలపై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లగుంది వీరన్న, మరికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య ప్రకాష్,మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ పట్టణ మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి,రామకృష్ణ శ్రీకాంత్,ఎం రాజు,టైసన్ రఘు,పి రాఘవేంద్ర, కటికే కాజా అని మహేష్ మల్లేష్ టింకు గౌడు, అల్ల ప్రకాష్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు రెండు అదనపు గదులు మంజూరై ఎనిమిది నెలలు

## రెండు అదనపు గదులకు రూ,30 లక్షలు మంజూరైన పట్టించుకోని అధికారులు

**మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ కస్పే గోవర్ధన్**



నారాయణపేట, డిసెంబర్ 6, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు రెండు అదనపు గదులు మంజూరైన మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ కస్పే గోవర్ధన్ తెలిపారు. నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ కస్పే గోవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ఎనిమిది నెలల కింద ప్రభుత్వ పాఠశాలకు రెండు అదనపు గదులు మంజూరు చేసిన నేటి వరకు ఎనిమిది నెలలు గడుస్తున్నఏ ఒక్క అధికారి కూడా ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా పట్టించుకోవడం లేదన్నారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు స్పందించి పాఠశాలకు మంజూరైన రెండు అదనపు గదుల పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నిరసన నేపథ్యంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడమే నా ప్రజా పాలన**
**ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**
**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**నిరసనల నేపథ్యంలో ముందస్తు అరెస్ట్**



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడమే నా ప్రజా పాలన అన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసం వద్ద కౌశిక్ రెడ్డిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ముందస్తుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిని వారి వారి నివాసాల వద్ద నుండి అరెస్టు చేసి గుమ్మడిదల పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్షంగా ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంత్రి హరీష్ రావు కేటీఆర్ అడుగుజాడల్లో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలనను అందించామని తెలిపారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకుల పై కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ప్రజల పక్షాన ప్రతిపక్షంగా ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని అన్నారు. తమపై అక్రమంగా ఎన్ని కేసులు పెట్టిన పోరాటం ఆగదని హెచ్చరించారు. నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి దేవేందర్ రెడ్డి తుపాకుల రాజు వాసుదేవ రెడ్డి ఆకుల సత్యనారాయణ శేఖర్గౌడ్ సూర్యనారాయణ ఆంజనేయులు యాదవ్ ఘటాటి రమేష్ యాదగిరి సుధాకర్ రెడ్డి మహేష్ యాదవ్ హరికృష్ణ శ్రీశైలం కాంతారావు రాజు బక్క సత్యనారాయణ ఆంజనేయులు యూనస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాళ్ళగూడలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి చేతుల మీదుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం**
**వేడుకలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, కార్తీక్ రెడ్డి తో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు**
**అమ్మవారి ఉత్సవాలతో రాళ్లగూడలో ఆధ్యాత్మిక శోభ**









రాజేంద్రనగర్, డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ వద్ద పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హంపీ పీఠాధిపతి శ్రీ విద్యానంద భారతి చేతుల మీదుగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వివిధ అతిరథ మహారథులతో పాటు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ప్రముఖ నేతలు తరలి రావడంతో రాళ్లగూడ లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ వద్ద పోచమ్మ తల్లి నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈ నేపథ్యంలో స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ సారధ్యంలో డిసెంబర్ 2వ తేదీ నుండి పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వహస్తాలతో పోచమ్మ తల్లి గర్భాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ ఈటెల రాజేందర్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య,కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మల్కారం సహకార బ్యాంకు చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ బూరుకుంట సతీష్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,నార్సింగి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ప్రశాంత్ యాదవ్, బండి శ్రీధర్ యాదవ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్ట సిద్దులు, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు భైరమోని మల్లేష్ ముదిరాజ్, కొనమొల్ల శ్రీనివాస్,శంషాబాద్ కౌన్సిలర్లు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్, అమృత సుధాకర్ రెడ్డి, తోకల విజయలక్ష్మి కృష్ణ యాదవ్, కోరని సునీత దయానంద్, స్థానిక నేతలు ప్రవీణ్ గౌడ్, మోహన్ రెడ్డి, సతీష్ యాదవ్, రవి యాదవ్, శేఖర్ యాదవ్, ప్రవీణ్ యాదవ్,బిక్షపతి ,నాగరాజు యాదవ్, తోట రాములు ముదిరాజ్, కాంగ్రెస్ నేత హీరే కార్ శివాజీ, తదితర నేతలు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్**

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, కార్తీక్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు చల్లా నర్సింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మెట్టు సాయికుమార్, నూతి శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తదితర నేతలను స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



# ధన్వాడ ఆర్ఎంపీ డాక్టర్కు పోలీసులు అప్పగించిన బ్యాగు




నారాయణపేట,డిసెంబర్ 6,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడకు చెందిన నారాయణ అనే ఆర్ఎంపీ డాక్టర్ నారాయణపేటకి మందులు కొనడానికి రాగా అతని యొక్క బ్యాగును నారాయణపేట లోని పెద్ద బ్రిడ్జి పక్కన ఉన్న షాప్ లో మర్చిపోగా అట్టి విషయం మర్చిపోయి బ్యాగ్ పోయింది అని అతను నారాయణపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది అతనికి సీసీ కెమెరాల సహాయంతో అతని బ్యాగును మరియు అందులోని పదివేల రూపాయలను తిరిగి అప్పజెప్పడం జరిగింది అని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. తన బ్యాగును డబ్బులను తిరిగి అప్పజెప్పినందుకు నారాయణపేట పోలీసులకు ఆర్.ఎం.పి డాక్టర్ నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



భారత రాజ్యాంగ నిర్మాత. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి. పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది.నంతరం మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసే సమయంలో ఈ దేశంలో ఉన్న అణగారిన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విద్యా ఉద్యోగ రాజకీయ సామాజిక రంగాలలో రిజర్వేషన్లు కల్పించడం వల్లనే బహుజనులు ఆర్థికంగా కొంత మేరకు అభివృద్ధిలో ముందుకు కొనసాగుతున్నారు.1956. డిసెంబర్ 6న బొంబాయి నగరంలో లక్షలాది బహుజనుల మధ్య తమ తుది శ్వాస విడిచారు.దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా బహుజనుల గుండెల్లో గూడు కట్టుకున్న ఏకైక మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ గారు.ఆయన వారసులమైన మనమందరం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.ఈ కార్యక్రమంలో పత్తి యాదయ్య,దాసరి మంత్రి వెంకట్రాములు, శ్రీనివాసులు, ఆర్ ఆంజనేయులు,ఎం కాంతారావు మరియు మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి.

**గిద్దకింది ప్రవీణ్ కుమార్, బాబు జగ్జీవన్ రావు సంఘం కార్యవర్గ సభ్యులు.**



(హవేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 06. మెదక్ పట్టణంలో గల స్థానిక గోల్కొండ వీధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ సంఘం కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివి వెలకట్టలేనిది అహర్నిశలు ఆయన బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేసారు ఆయన చదువుకునే రోజుల్లోనే ఎన్నో ఒడి దుడుకులను సవాళ్ళను ఎదుర్కొని రాజ్యాంగం రాసేంత స్థితికి చేరాడంటే అతిషయోక్తి కాదు ప్రపంచ దేశాల్లో కూడా స్థానం సంపాదించుకున్నారంటే అది మనమందరం గర్వించదగ్గ విషయం ఆ మహనీయునీ కోసం ఎంత చెప్పిన తక్కువే అన్నారు ఇట్టి కార్యక్రమంలో గోల్కొండ వీధి అంబేద్కర్ వాదులు బంజపల్లిసిద్ధిరాములు, అయితారం ప్రభాకర్, బోడెల్లిగారిలక్ష్మణ్, కసాపురంఅరవింద్, గంటని రాజు, చిన్నారోళ్ల లక్ష్మణ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# 317 బాధితుల నిరసన




నారాయణపేట,డిసెంబర్ 6,( నగర నిజం):నారాయణపేట జిల్లా మరికల్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో 317 జిఓ వచ్చి మూడు సంవత్సరాలయిన సందర్భంగా బ్లాక్ డే నిర్వహించారు. 317 జిఓ ద్వారా తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 317 జిఓ బాధిత ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 317 జిఓ ద్వారా తలెత్తిన అన్ని సమస్యలను పరిష్కరించాలని ముక్తకంఠంతో ఉపాధ్యాయులు నినదించారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి మఠం శివ శంకర్ ఉపాధ్యాయులు సునీత శ్రీనివాసులు భారతి అనిత రాఘవేందర్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



(హవేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 06. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు పిడిత కులాల కోసం ఆయన చేసిన పోరాటం ఎనలేనిది బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడ్డ గొప్పమానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు ఆయన చేసిన సేవలు మరువలేనివీ అని కొనియాడారు ప్రపంచంలో నే ఉన్నత స్థాయికి ఎదిగిన మహానేత నేటితరం యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మ్యాకలరవి కాంగ్రెస్ పార్టీమెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ మెదక్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అమీర్ మైనారిటీ మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుఫీ ఎస్టీ సెల్ మెదక్ పట్టణ అధ్యక్షులు దేవి సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు బాలరాజు ప్రభాకర్ అయితారం ప్రభాకర్ అల్లూరి కృష్ణ ఏసు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near

# మహిళలు అద్భుతాలు సృష్టిస్తారనే నమ్మకం, అందులో మన తాండూరు మహిళలు ముందు వరుసలో ఉండాలి

**తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తాండూరు పట్టణంలోని ఎస్.వి.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.మహిళ సహాకర పొదుపు సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శన, చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం మహిళ సంఘం సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ మహిళలు ఉద్యోగాలు, ఉపాధి ఆశించడం కాకుండా ఇతరులకు ఉపాధి కోసం అవకాశాలు కల్పించే విధంగా ఎదగాలని మా ప్రభుత్వ సంకల్పమని అన్నారు.మహిళలు అంటే కేవలం వంటింటికే పరిమితం కాకుండా స్వయం శక్తిగా ఎదగాలని ప్రభుత్వం పని చేస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల మరమత్తులు మహిళ సంఘాలకు అప్పచెప్పడం జరిగింది.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.మహిళ సంఘం సభ్యులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో అద్భుతాలు సృష్టిస్తురని నాకు నమ్మకం ఉంది.ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు మహిళ సంఘం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ కుమారుడు శివాంచ్ గౌడ్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 6 నగరనిజం: నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నందిగామ తాజా మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, కుమారుడు శివాంచ్ గౌడ్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాజా మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, దంపతులను శాలువలతో ఘనంగా సన్మానించిన అయ్యప్ప కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసి అశోక్ గౌడ్, బంటారం సుదర్శన్ గౌడ్, తుమ్మల నరసింహ యాదవ్, నాట్కో శ్రీనివాస్, బి మల్లేష్ గౌడ్, కావాలి మల్లేష్, నిరంజన్ గౌడ్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా డైరీ ట్రెండ్స్ లాంచింగ్ సెర్మని లోగోను ఆవిష్కరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి,



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 6 నగర నిజం కొత్తూరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి చైర్మన్ గా ఉన్న డైరీ ట్రెండ్స్ లాంచింగ్ కార్యక్రమం హైదరాబాదులోని బేగంపేట్ లో మ్యారి గోల్డ్ హోటల్లో అట్టహాసంగా జరిగింది.డైలీ ట్రైన్స్ లోగోను మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..తనకు ఎంతో బిజీ షెడ్యూలు ఉన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గద్బలంతో కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం డైరీ ప్రొడక్ట్స్ కు మార్కెట్లో చాలా కాంపిటీషన్ ఉందని నాణ్యమైన ఉత్పత్తులను అందించి డైరీ ట్రెండ్స్ మంచి పేరు తెచ్చుకొని రాష్ట్రవ్యాప్తంగా,దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ప్రస్తుత కాలంలో బేకరీ ఐటమ్స్ ఐస్ క్రీమ్స్ ప్రతి ఒక్కరు తింటున్నారని అన్నారు. బ్రాండ్ సక్సెస్ ఐ మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి మంచి వ్యాపారవేత్తగా ఎదగాలని కోరుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.డైరీ ట్రెండ్స్ ఒక బ్రాండ్ గా రూపాంతరం చెందాలని అన్నారు.కార్యక్రమానికి సినీ హీరో విశ్వక్సేన,నిర్మాత బండ్ల గణేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనంతపద్మనాభ ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనితారెడ్డి దంపతులు, కాశీనాథ్ రెడ్డి, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, కోమ్ము కృష్ణ,కాంగ్రెస్ నాయకులు తులసి రామ్ నాయక్,ఎర్రోళ్ల జగన్,యువ నాయకుడు నవీన్ చారి,కేకే కృష్ణ, ఎం శివప్రసాద్ గౌడ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**తాండూరు వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించండి..**
**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి....**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ గారి నూతన వినాయక సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిప్రారంభించారు.ఈ సందర్భంగా వారు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియాజేస్తూ తాండూరు పట్టణ ప్రజలకు పరిసర ప్రాంతల వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నంమహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన ద్వార స్థాపన

**పునర్నిర్మాణంలో భాగంగా చురుగ్గా కొనసాగుతున్న ఆలయ పనులు**
**తమిళనాడు శిల్పులచే నిర్మాణం పనులు**
**కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణ**








పెద్ద శంకరంపేట (నగర నిజం) ప్రతినిధి రమేష్ డిసెంబర్ 06మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా శుక్రవారం నాడు ఆలయ ధర్మకర్తలు ఆలయ ప్రధాన ద్వార స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల చే ఈ కార్యక్రమానికి నిర్వహించారు. సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం మంటపం మరియు గోపురం భాగం పాక్షికం గా దెబ్బతినడంతో ఆలయ ధర్మకర్తలు ఆలయాన్ని తొలగించి అదే స్థానంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో తమిళనాడు శిల్పులచే పునర్నిర్మాణ పనులు చేపట్టాడు. తమిళనాడుకు చెందిన 15 మంది శిల్పులు ఆలయ నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారు ఈ ఆలయంనిర్మాణంలో పూర్తిగా ఆళ్లగడ్డ నుండి తెప్పించిన కృష్ణశిల నల్లరాతిని వాడి నిర్మాణం చేపట్టడం విశేషం, తమిళ నాడు శిల్పులు ఆ రాతిని తమ నైపుణ్యాన్ని చాటి అందంగా మలిచి ఆలయాన్ని సుందరంగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే బాలా ఆలయం నిర్మించి దాంట్లో వేణుగోపాల స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి స్వామివారికి నిత్య పూలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి. వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాన్ని సుందరంగా అలంకరించి ప్రతి ఏటా పెద్ద ఎత్తున వేడుకలు జరుపుతున్నారు. ఆలయ ధర్మకర్తలు స్వర్గీయ ఆసూరి శేషాచారిపంతులు గారి కుమారులు తమ భుజాలపై వేసుకొని సొంత నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణంలో అధిక భాగం పనులు పూర్తయ్యాయని వచ్చే ఉగాది నాటికి పూర్తి నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు నరేంద్ర మోడీ

**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**



హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ ) డిసెంబర్ రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు నరేంద్ర మోడీ అని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.శుక్రవారం నాంపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సభను దేశవ్యాప్తంగా ప్రజానీకమంతా జరుపుకుంటున్నారు.రాజ్యాంగాన్ని కాపాడండి అని కొంత మంది రాజకీయ వక్తలు కుట్రపూరిత ప్రయత్నం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, పార్లమెంట్లో అడుగు పెడుతున్నప్పుడు రాజ్యాంగానికి మొక్కి రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తానని ప్రతిజ్ఞ పునిన మహనీయుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు.ఈ దేశంలో ఉత్పత్తి అయిన సమస్త సంపద, సమస్త ప్రజల అవసరాలను తీర్చాలని చెప్పిన మహనీయుడు అంబేద్కర్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలని చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి ఆశయాలని గుర్తు చేసుకొని వాటిని అమలు చేయడం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# సోనియా గాంధీ లేనిదే తెలంగాణ లేదు

**పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి ఏడాదిలో చేసి చూపించాం**
**అధికారం కోల్పోయిన కేటీఆర్ అహంకార ధోరణి వీడలేదు**
**అధికారం లోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారు**
**తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం**
**డిసెంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలలు**
**పదేళ్ల నిరంకుశ పాలన కు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడారు**
**బీజేపీ పార్టీ అధ్యక్షులు స్మత్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదు**
**టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**




హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ )డిసెంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.శుక్రవారం గాంధీ భవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోనియా గాంధీ లేనిదే తెలంగాణ లేదన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ఏడాదిలో చేసి చూపించిందన్నారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది అధికారం కోల్పోయిన కేటీఆర్ అహంకార ధోరణి వీడలేదు కేటీఆర్ పగటి కలలు కంటున్నారు లక్షల కోట్లు దోపిడీ చేసిన మీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎలా అనుకుంటున్నారు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ కోసం కేటీఆర్, కవిత ఏం త్యాగం చేశారని రాజీవ్ గాంధీ గారి గురించి మాట్లాడుతున్నారు కేటీఆర్ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదు దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ దోచుకున్న కుటుంబం ఏదైనా ఉందంటే అది కేసిఆర్ కుటుంబం బిఆర్ఎస్ హయంలో స్వేచ్ఛ కొరవడింది సీఎం రేవంత్ హయంలో స్వేచ్ఛకు కొదువ లేదు కౌశిక్ రెడ్డి వాడిన భాష సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందిలి చట్టం ఎవరికి చుట్టం కాదు పదేళ్ల నిరంకుశ పాలన కు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు కేసిఆర్ ,కేటీఆర్ తప్ప బిఆర్ఎస్ పార్టీలో ఎవరుకూడ ఉండలేని పరిస్థితి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి సరిగ్గా సరిపోయే పేరు కిస్మత్ రెడ్డి బీజేపీ పార్టీకి పేదల గురించి మాట్లాడే హక్కు లేదు ప్రతిపక్ష నాయకుడిని ఫాం హౌస్ లో బంధించి కేటీఆర్, హరీష్ పిల్ల చేష్టలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు లా అండ్ ఆర్డర్ డిస్టబ్ చేస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.ఈ సమావేశం లో ఎంఎల్సి లు అమెర్ ఆలీఖాన్, బల్మూరి వెంకట్ అధికార ప్రతినిధి లింగం యాదవ్, మీడియా ఇంచర్గే సమా రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శివసేన పార్టీ ఆద్వర్యంలో అంబేద్కర్‌కు ఘననివాళి



హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ )భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ శివసేన పార్టీ ఆద్వర్యం లో ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో శివసేన ఉద్దవ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్,గణేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి ,బాలకృష్ణ రమేష్ అనిల్ కుమార్ గోపాల్ ప్రకేశ్ వినోద్ తదితరులు పాల్గొని ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులర్పించారు

# "పేదింటి వధువు..దివ్యాంగురాలు పెళ్ళికి ఆర్ధిక సహాయం"



కరీంనగర్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ ) పేదింటి వధువు..దివ్యాంగురాలు పెళ్ళికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణు గోపాల చారి మరియు తెలంగాణ యునైటెడ్ మోటర్ వైండింగ్ వర్కర్, ఫెడరేషన్ అధ్యక్షులు కాయతోజు పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల పేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన కీర్తిశేషులు ఇమ్మడోజు తారయ్య-స్వరూప గార్ల ప్రథమ పుత్రిక చి"ల"సౌ" సరిత ( కల్యాణి)- చి" శ్రీనివాస్ వధూవరులు ఇద్దరూదివ్యాంగులే వారి వివాహ ఖర్చుల నిమిత్తం ఔదార్యం గల దాతలు కలిసి 28 వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు నూతన వస్త్రాలను వారికి అందజేశారు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి కరీంనగర్ జిల్లా తెలంగాణ మోటార్ వైండింగ్ వర్కర్ వెల్ఫేర్ ఫెడరేషన్ సంఘ నాయకుడు కాయితోజు పవన్ కుమార్ ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్ జిల్లా కోశాధికారి ఇమ్మడోజు భద్రయ్య జిల్లా ఉపాధ్యక్షులు చల్లోజు సత్యనారాయణ, తుంబోజు లక్ష్మీనారాయణ పర్ఫెక్ట్ ప్లైవుడ్ సెంటర్, శ్రీమంతుల సదాశ్రీ ధరణి యూట్యూబ్ ఛానల్, వంగల సత్యం అండ్ వంగల బ్రదర్స్ జ్యువెలరీ,విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం కరీంనగర్ మండల అర్బన్ అధ్యక్షులు గర్రెపల్లిశ్రీనివాస్, చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి ఉదారం కనుక చారి,( డాక్టర్ ) పాలోజు విజయ్ కుమార్ చారి, విశ్వబ్రాహ్మణ మాతృ సంఘం జిల్లా కన్వీనర్ శ్రీరామోజు రవీంద్ర చారి,నగర కన్వీనర్ తిప్పారపు శ్రీనివాస్ ,కలికోట మోహన్ చారి ఓంకార్ టింబర్ డిపో, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రోజు లక్ష్మీనారాయణ పుప్పాల మహేష్ గీతాశ్రీ గ్రానైట్, శానగుండ నరేష్ , ఆలేటి సత్యవతి, జవ్వాజి వెంకటలక్ష్మి , జర్నలిస్ట్ ఉప్పుల సురేష్ , నల్లమాజు సంతోష్ ,కడారి శాంత శ్రీనివాస్, గంగాధర లక్ష్మీనారాయణ, మియాపురం జనార్ధన్ అండ్ కమల్ సౌండ్స్ బ్రదర్స్, గొల్లపల్లి శంబయ్యలు అందించి నూతన వధూవరులకు ఆర్థిక సహాయాన్ని అందించి వారికి ఆశీస్సులు అందించగా ఆర్థిక సహాయం అందించిన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో సాయి గీతికకు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం

**జాతీయ పోటీల్లో ఎంపిక**



విజయవాడ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్) కర్నూలుకి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూల్ల సూర్యనారాయణ, పుష్పలత దంపతుల ముద్దుబిడ్డ పి సాయి గీతిక విజయవాడలో జరిగిన సీనియర్ రాష్ట్రస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో మూడో స్థానంలో నిలిచి త్వరలో జాతీయ స్థాయిలో జరిగె ఆర్చరీ పోటీలలో జార?ండ్ జంషెడ్ పూర్ లో జాతీయ విభాగానికి ఎంపికైనది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వివరాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి వారికి మరింత మెరుగైన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాల్సిందిగా ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు,పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న కొత్తూరు పోలీసులు



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 6 నగర నిజం మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు,ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమంగా అరెస్టుకి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చలో ట్యాంక్ బండ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కొత్తూరు మండల, మున్సిపాలిటీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, కౌన్సిలర్ సోమ్లా నాయక్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోల్ల లక్ష్మయ్య, విర మోని శ్రీనివాస్,బండి కృష్ణయ్య,రాజశేఖర్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయ సబ్ జూనియర్ హాకీ మహిళా ఛాంపియన్ షిప్

**11 రోజులపాటు 44 మ్యాచ్ ల నిర్వహణ**
**ఫైనల్స్ లో మధ్యప్రదేశ్ పై నెగ్గిన జార్కండ్**
**మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా హైదరాబాద్**
**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**



హైదరాబాద్ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్) ఒక ఏడాది కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడారంగంలో సమూల మార్పులు సాధించామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఈరోజు సికింద్రాబాద్ ఆర్ ఆర్ సి గ్రౌండ్ లో జరిగిన 14వ జాతీయ సబ్ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి హాజరైనారుఈ సందర్భంగా ఆయన ట్లాడుతూ, పది సంవత్సరాల నుండి నిర్వీర్యం అయిపోయిన క్రీడారంగానికి జీవసత్వాలు కల్పించే దిశగా ఈ ఏడాది కాలంలో అనేక చర్యలు చేపట్టామని అన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని ఇనుమడు ఇంక చేసే విధంగా జాతీయ అంతర్జాతీయ పోటీలకు ఆ తిథ్యం ఇస్తామని ఆయన తెలిపారు. ఒకవైపు మెగా టోర్నమెంట్లు నిర్వహిస్తూనే గ్రామీణ క్రీడాకారులకు చేయూతని అందించేందుకు సీఎం కప్ 20 24 ను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో దాదాపు 11 రోజులపాటు 44 మ్యాచులు నిర్వహణ జరిగింది. ఈరోజు మధ్యప్రదేశ్ ఝార?ండ్ రాష్ట్రాల మధ్య జరిగిన ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించి,మ్యాచ్ ను తిలకించారు. ఫైనల్ లో నెగ్గిన జార?ండ్జట్టుకు మూడు లక్షల రూపాయల నగదు బహుమతి, రెండో స్థానంలో నిలిచినమధ్యప్రదేశ్ జట్టుకు 2 లక్షల రూపాయల పురస్కారం, మూడో స్థానంలో నిలిచిన మిజోరం జట్టుకు లక్ష రూపాయలు నగదు పురస్కారాన్ని స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. విజేతలకు ట్రోఫీతో పాటు మెడల్స్ ను బహుకరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి,మైనారిటీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి, హాకీ ఇండియా సెక్రెటరీ భోలేనాథ్ సింగ్ జి కోశాధికారి శేఖర్ జె.మనోహరన్ సహాయ కార్యదర్శి ఫిరోజ్ అన్సారి సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తెలంగాణ హాకీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొండా విజయకుమార్ భీమ్ సింగ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ డిమాండ్లపై పార్లమెంట్లో ప్రత్యేక చర్చను చేపట్టాలి

**కేంద్రం బీసీల హక్కులను కాలరాస్తే సహించం**
**బీసీల అభివృద్దె దేశ అభివృద్ధిగా చూడాలి**
**బీసీలను విస్మరిస్తే కేంద్రంపై తిరగబడతాం**
**పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టకపోతే లక్ష మందితో ఢిల్లీ ముట్టడి చేపడతాం**
**సామాజిక న్యాయం ఎజెండగా దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతాం**
**ఓబిసి జాతీయ సెమినార్ లో జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**




న్యూ ఢిల్లీ డిసెంబర్ 6 (నగరనిజం న్యూస్ )దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న ఓబీసీల డిమాండ్లపై ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రెండు రోజులపాటు ప్రత్యేక చర్చను చేపట్టాలని, ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను గౌరవించాలని,కేంద్రం కనుక బీసీల హక్కులను కాల రాస్తే బీసీ ఐక్యమై కేంద్ర ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్రంపై ఫైర్ అయ్యారు నేడు న్యూఢిల్లీలోని ఏపీ భవన్లో గురజాడ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓబిసి జాతీయ సెమినార్ జరిగింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్ కు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు, గోవా అధ్యక్షులు మధు నాయక్, ఢిల్లీ అధ్యక్షులు ఆన్సర్ రాజ్, లు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మొదటగా జాజులో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రతిరోజు అఖండ భారత్, స్వర్ణ భారత్ అంటూన్నారే తప్ప 60 శాతం ప్రజల ఆకాంక్షలను గుర్తించడం లేదన్నారు బీసీల అభివృద్దె దేశ అభివృద్ధి గా ప్రధాని భావించినప్పుడే దేశం అఖండ భారతి గా మారుతుందనిఆయన అన్నారు బీసీ డిమాండ్లపై పార్లమెంట్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి రొండు రోజులపాటు బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట, జాతి జనగణలో బీసీ గణన, జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ల పెంపు, తదితర డిమాండ్లపై పార్లమెంట్లో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో సామాజిక న్యాయం ఎజెండగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని, 29 రాష్ట్రాల్లో ఓబిసి ఉద్యమాన్ని బలోపేత చేయడం కోసం దేశవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టి ఆరు నెలల్లో లక్ష మందితో ఢిల్లీని దిబ్బందిస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు తెలంగాణ మోడల్ గా దేశంలో కుడా కులగనను నిర్వహించాలి

### తెలంగాణ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుల్కోవాలి : ఎంపీ మల్లు రవి

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనణ దిగ్విజయంగా పూర్తి అవుతున్నందున తెలంగాణ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకొని దేశవ్యాప్తంగా కూడా సమగ్రనన జరిపి బీసీలకు విద్యా, ఉద్యోగ ఆర్థిక, రాజకీయ రంగంలో జనాభా ప్రకారం వాటా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు మల్లురవి డిమాండ్ చేశారుఎస్సీ, ఎస్టీ అలాగే అగ్రవర్ణాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పిస్తూ, బీసీలను మాత్రం పూర్తిగా విస్మరించడం కేంద్రానికి తగదన్నారు బీసీల విషయంలో ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జాతి జనగణలో బీసీ గణణన చేపట్టాలని భారత జోడయాత్ర సందర్భంగా దేశమంత పర్యటించి బిసి నినాదాన్ని ముందుకు తీసుకుపోతున్నారని, బిజెపి బీసీని ప్రధానమంత్రి చేసిన బీసీలకు ఉపయోగం లేకుండా పోయిందని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులగనణ నిర్వహించి సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని ఆయన తెలిపారు బీసీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన వెల్లడించారుమాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ బీసీల డిమాండ్ల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి దేశంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులను కలిసి బీసీ డిమాండ్లపై పార్లమెంట్లో చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు బీసీ ఉద్యమాన్ని గతంలో మండల కమిషన్ సందర్భంగా చేసిన విధంగా మరొకసారి పెద్ద ఎత్తున ఐక్యంగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారుబీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కేసన శంకర్రావు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో బీసీల చర్చ లేకపోవడం విస్మయానికి గురిచేస్తుందని కనీసం ఈ పార్లమెంటు సమావేశాల్లో 60 శాతం జనాభా ఉన్న బీసీల డిమాండ్ల పరిష్కారం కోసం పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి బీసీల భవిష్యత్తుకు ప్రభుత్వం బాసటగా ఉండాలని ఆయన కోరారు బీసీలను విస్మరిస్తే బిజెపికి రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఓబీసీ నేతలు కుందారం గణేష్ చారి, బాలగొని బాలరాజు గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, జి పాండు కురుమ, దానకర్ణ చారి, చెన్నయ్య, నాగమల్లేశ్వరరావు, జాజుల లింగయ్య, శ్రీనివాస్ గౌడ్ నరసింహ నాయక్, అయిలి వెంకన్న, రఘు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయండి

**పెండింగ్ బిల్లులు రూ, 60 లక్షలు**
**మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ కే.గోవర్ధన్**



నారాయణపేట, డిసెంబర్ 6, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాల లలో గత సంవత్సరం కిందట మన ఊరు మనబడి పథకం కింద రూ, 60 లక్షలకు పైగా అభివృద్ధి పనులను ప్రవేటుకు దీటుగా పూర్తి చేయడం జరిగిందని మరికల్ గ్రామం మాజీ సర్పంచ్ కే గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం మరికెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ కే. గోవర్ధన్ మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద అదనపు గదులు, మరుగుదొడ్లు,కాంపౌండ్ వాళ్లు, పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులను ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడం జరిగిందని ఆయన వివరించారు. పాఠశాలలో అభివృద్ధి పనులను పూర్తిచేసిన నేటికీ సంవత్సరం నర గడుస్తున్న పెండింగ్ బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన వివరించారు. పాఠశాల పనుల కోసం బయట అప్పులు తీసుకురావడం జరిగిందని ఆయన వివరించారు. బిల్లుల కోసం ప్రతి రోజు పంచాయతీరాజ్ కార్యాలయం చుట్టూ, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని ఆయన వివరించారు.నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దృష్టికి పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల అలా పెండింగ్ బిల్లులు 60 లక్షలు వెంటనే మంజూరు చేసేలా సహకరించాలని ఆయన కోరారు.

# మాత శిశు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని మాత శిశు జిల్లా ఆస్పత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగాప్రారంభించారు.మహిళల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా క్యాంటిన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల, లక్ష్మణ్, జిలాని, ఆసుపత్రి సూపరింటెండెంట్ రవిశంకర్, ఆసుపత్రి సిబ్బంది, రాథోడ్ సునీల్, రాథోడ్ కళావతి, రమావత్ కిషన్ ,రమావత్ అనిత, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఆందోల్ మాజీ శాసనసభ్యుడు చంటి క్రాంతి కిరణ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినులకు పండ్ల పంపిణీ చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు మోట్లకుంట సంగమేశ్వర్



నగర నిజం రిపోర్ట్ శ్రీను ఆందోల్ మాజీ శాసన సభ్యుడు చంటి క్రాంతి కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రోజున రాయికొడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు రాయికొడ్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు మొట్లకుంట సంగమేశ్వర్ పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే నేటి పౌరులు అన్నారు.అంతే కాకుండా ఎక్కడి నుంచి మి లక్ష్యాయాల సాధన కోసం తల్లి దండ్రులను విడిచి ఉన్న మీరు చదువే లక్ష్యంగా పెట్టుకొని అత్యున్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు.మహిళలు కూడా అన్ని రంగాలలో ముందుండాలన్నారు.సమాజములో ఎలాంటి అవరోదనలకు కృంగిపోకుండ సమాజం తలెత్తుకునేల ఒక్క అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు.రాబోయే 10 వ తరగతి పరీక్షలో మంచి ఫలితాలను సాధించి మి ప్రతిభను కనబరుచుకోవలన్నారు. ఈ కార్యక్రమములో పలువురు బీ,అర్,ఎస్ యువనాయకులు కస్తూర్బా బాలికల వసతి గ్రహం సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి( డిసెంబర్ 6) అంబేద్కర్ వర్ధంతి మామిడి పూరి వెంకట రంగయ్య ఫౌండేషన్ శ్రీనివాస్ గారి నేతృత్వంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలు ఆవిష్కరించారు యువకులు యువ నాయకులు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ యువకులను నెలకొల్పారు అంబేద్కర్ వర్ధిల్లాలని యువకులు కృషి చేసి ముందుకు నడిపించాలని కోరారు

# మున్నూరు కాపు మహిళా స్టేట్ సొసైటీ డైరెక్టర్‌గా మట్టి మంజుల బాలరాజు పటేల్ నియామకం



MKMACCS/18/2024

Date : 08/11/2024

ఎన్నిక ధ్రువ పత్రం

శ్రీమతి మట్టి మంజుల బాలరాజ్ పటేల్, మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గం గారు మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ (ఎమ్.కె.ఎమ్ మ్యాక్స్) డైరెక్టర్ గా ఎన్నికైనారని పుటం పురుషోత్తము రావు ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎమ్.కె.ఎమ్. మ్యాక్స్ గారు ఎన్నిక ధ్రువ పత్రం ఇవ్వనైనది.

ఈ ఎన్నిక ఎమ్.కె.ఎమ్. మ్యాక్స్ చట్టం నిబంధనలను అనుసరించి వారి రిటైర్‌మెంటును నిర్ణయించబడుతుంది.

తమ శ్రేయోభిలాషి

(పుటం పురుషోత్తము రావు పటేల్)
ముఖ్య కార్యనిర్వాహణ అధికారి

మేడిపల్లి,డిసెంబర్06(నగరనిజం): మున్నూరుకాపు మహిళాపరస్పర సహాయసహకారసంఘం లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ గా మేడిపల్లి మండలంపీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మట్టిమంజుల బాలరాజ్ పటేల్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.గురువారం సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ముఖ్య కార్యనిర్వహణ అధికారి పుటంపురుషోత్తంరావు పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు మహిళాపరస్పర వినియోగదారుల ఎన్నికలునిర్వహించారు.ఈమేరకువేములవాడఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్,సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ చేతులమీదుగా మట్టి మంజుల బాలరాజ్ పటేల్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మట్టి మంజుల బాలరాజు పటేల్ మాట్లాడుతూ... నా మీద నమ్మకంతో డైరెక్టర్ గానియమించినందుకు మున్నూరు కాపు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా హొంగార్డ్స్ రైసింగ్‌డే నిర్వహించిన అధికారులు

**హొంగార్డ్స్ అందిస్తున్న సేవలు అమోఘం**
**హొంగార్డ్స్ కు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 నగరనిజం :శాంతి భద్రతల పరిరక్షణలో హోం గార్డ్స్ అధికారులు, పోలీస్ అధికారులతో కలసి పని చేయాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.హొంగార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లో కేక్ కట్ చేసి హోం గార్డ్స్ రైసింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లోని హోం గార్డ్స్ అధికారులతో కలసి హోం గార్డ్స్ రైసింగ్ డే కార్యక్రమంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉంది. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులతో కలసి విధులు నిర్వహితున్న హోం గార్డ్స్ అధికారులకు అభినందనలు తెలిపారు జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హొంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వర్షాకాలం లో వాగులు ప్రవహించినప్పుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హొంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని వారి సేవలను .హొంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు.పోలీస్ మరియి హోం గార్డ్స్అధికారులు ఒక కుటుంబం లాగ కలసి పని చేస్తూ, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించుదాం. హోం గార్డ్స్ అధికారులకు ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా వచ్చి కలవాలని, ప్రతి ఒక్క హోం గార్డ్స్ అధికారి తమ కుటుంబం పట్ల బాధ్యతగా ఉంటూ, తమ తమ ఆరోగ్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ తెలియజేశారు.అనంతరం ఎస్పీ జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్నా ముగ్గురు హోం గార్డ్స్ అధికారులకు శాలువాతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ టీవీ హన్మంత్ రావు ఆర్ ఐ డేవిడ్, అంజాత్ పాషా ఆర్ఎస్ఐ లు, జిల్లా హోం గార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ ఆర్గనైజర్ చంద్ పాషా , జిల్లా లోని హోం గార్డ్స్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, భారత రాజకీయ న్యాయవాది, భారత ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ ప్రబుద్ధుడు, సంఘసంస్కర్త, అంటరాని వ్యవస్థ, కుల నిర్మూలన పోరాటాల ఉద్యమాల ద్వారా స్వేచ్ఛ వ్యవస్థ, కోసం నిరంతరం పోరాటం చేసిన బహుజన విప్లవ జ్యోతి

**ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజు మాదిగ**



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 06 డాక్టర్ బాబాసాహెబ్ బీమా భాయ్ రాంజీ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి నివాళి, సందర్భంగా ఈరోజు మెదక్ రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు అర్పించడం జరిగింది సందర్భంగా నాయకులు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజ్ మాదిగ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్సేట్ రవి అంబేద్కర్ సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి తోయిట సైదులు మాదిగ ఎంప్లాయ్ యూనియన్ ఉపాధ్యాయ నాయకులు దాసు సురేష్ అల్లూరి కృష్ణ ప్రభాకర్ ఏసు ప్రవీణ్ లాయర్ సిద్ధిరాములు వెంకటి బొందయ్య ఇతరేతర నాయకులు మాట్లాడుతూ ఆనాటి మహనీయుని మీ పుణ్య పాదాలకు ధన్యవాదాలు అని తెలిపారు నిరుపేద కుటుంబంలో. జన్మించిన జననం 1891 ఏప్రిల్ 14, (14 వ సంతానం ) , మరణం 1956 డిసెంబర్ 6. తండ్రి రాంజీ సక్పాల్, తల్లి బీమా భాయ్. పుట్టిన స్థలం మౌ. మధ్యప్రదేశ్. సొంత గ్రామం, అంబే వాడ, రత్నగిరి జిల్లా, మహారాష్ట్ర. నుండి దేశవ్యాప్తంగా అణగారి వెనుకబడిన వర్గాల హక్కుల కొరకు ఎనలేని అలుపెరుగని ఎన్నో పోరాటాల ద్వారా సమాజంలో ఉండబడే అంటరానితనాన్ని నివారిస్తునే అక్షరము, రక్షణ ,హక్కులు లేని. శూద్రులకు అతిశూద్రుల కు. అక్షర జ్ఞానాన్ని, రక్షణ వలయాన్ని, సాధించి చట్టం చేసిన, రథసారధివి. ఈ ఇవే మా జోహార్లు అర్పించామన్నారు నిస్వార్థ జీవి తనకున్న కుటుంబ సంతానం లెక్కచేయకుండా సర్వస్వం కోల్పోయిన దేశం కోసం దేశ ప్రజ సామాన్య బహుజనుల కు,సర్వభౌమ అధికారమై, సౌమ్యవాదమై, లౌకికమై, సోదర భావమై, స్వేచ్ఛ, సమానత్వం ,సౌభ్రతత్వం, సమైక్యవాదమై. భారత అన్ని మతాల అన్ని కులాల భిన్నత్వంలో ఏకత్వమై. గణతంత్ర సమైక్య రాజ్యాంగ చట్టమై రక్షణ కల్పిస్తున్న భారత జాతి ప్రజల పట్ల ఉదయించిన సూర్యుడా. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు పరుస్తానే తప్ప ఆయనకు నిజమైన ఇదే మా ఘనమైన నివాళులర్పించినోలం కాలేరన్నారు కావున. కేంద్ర రాజధాని ఐక్యరాజ్య సమితి. అంబేద్కర్ గారిని భారతదేశ జాతిపిత ప్రకటించాలని కోరారు అలాగే కరెన్సీ నోట్లపై ఆయన చిత్రపటాన్ని ముద్రించాలని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య దేశానికి అతి పెద్ద లౌకిక భారత రాజ్యాంగాన్ని అందించిన మహా యోధుడు ప్రపంచ మేధావి విశ్వ విజేత. భారత రాజ్యాంగ విజయానికి సారథి దేశానికి బాటలు వేసిన ఆదర్శప్రాయకుడు అన్నారు మీ త్యాగం, మీ ప్రాణ బిక్ష తో, ఈ అనేక జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ అనేక రూపంలో జీవిస్తున్న ఓ అభాగ్యుడిని. ఘనమైన ఘనత అని కొనియాడారు.

# కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అధ్యాపకుడు ఎం.ఎం.ఎల్.ఎం. ప్రసాద్ కు డాక్టరేట్



మొయినాబాద్,06(నగర నిజం):అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తు వివిధ అంశాలపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందడం అభినందనీయమని జోగినపల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ బి. వెంకటరమణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అమ్డాపూర్ చౌరస్తాలో గల జోగినపల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్ డిపార్ట్మెంట్లో లో హెచ్వడీగా పని చేస్తున్న ఎం.ఎం.ఎల్.ఎం. ప్రసాద్ తమిళనాడులోని కొయంబత్తూర్ యూనివర్సిటీలో థైరాయిడ్ వ్యాధి వాటి లక్షణాలపై పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధన విజయవంతం కావడంతో కొయంబత్తూర్ యూనివర్సిటీ వారు ప్రసాద్కు థైరాయిడ్ వ్యాధిపై పరిశోధన నిర్వహించినందుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జోగినపల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టరేట్ పొందిన ప్రసాద్కు సన్మాన, అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రిన్సిపల్ వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యారంగంలో చదివేది ఎంతైనా ఉందని అదే విధంగా పరిశోధనలు ఎన్ని చేసిన తక్కువే అని చేస్తున్న పరిశోధనలు నేటి సమాజంలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. రసాయన శాస్త్రంలోని థైరాయిడ్ వ్యాధి లక్షణాల మీద పరిశోధన నిర్వహించడం, అదే విధంగా డాక్టరేట్ పొందినందుకు జోగినపల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఎంతో గౌరవంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకుకృషి చేస్తా మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి,డిసెంబర్06(నగరనిజం): భారత రాజ్యాంగనిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శుక్రవారం పిర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... రాజ్యాంగనిర్మాత,అణగారిన వర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, మహిళా హక్కుల కోసం పదవిని త్యాగం చేసారని,అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ, విద్య,రాజకీయ అంశాల అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని ఆ మహానుభావుని యొక్క ఆశయాలను సాధించడములో ముందుండి దేశ భవిష్యత్తులో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుంది అని ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులుమాడుగుల చంద్రారెడ్డి,పప్పుల అంజిరెడ్డి,బుచ్చి యాదవ్, పంగ ప్రణయ్ కుమార్,మణిరామ్ నాయక్,చింతల నరసింహారెడ్డి,సుక్క జయేందర్,బొటుమంచి సునీల్, కాటపాక కుమార్,తవిటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**తాండూరు వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించండి..**
**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి....**






నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ గారి నూతన వినాయక సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిప్రారంభించారు.ఈ సందర్భంగా వారు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియాజేస్తూ తాండూరు పట్టణ ప్రజలకు పరిసర ప్రాంతల వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నంమహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మంచన్ పల్లి, గ్రామంలో మహా పడిపూజ అల్వాల కృష్ణయ్య గౌడ్ కుమారులు సురేష్ గౌడ్ స్వామి నరేష్ గౌడ్ స్వామి

**పాల్గొన్న కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్,**




షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 6 నగర నిజం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని మంచన్ పల్లి గ్రామం మహా పడిపూజ అల్వాల కృష్ణయ్య గౌడ్ కుమారులు అల్వాల సురేష్ గౌడ్ స్వామి అల్వాల నరేష్ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి మండలాలకు చెందిన సుమారు 600 మంది అయ్యప్ప స్వాములు తరలివచ్చి హరిహర సుతుడిని స్మరించుకొని పులకించి పోయారు. అల్వాల కృష్ణయ్య గౌడ్ నివాసంలోని అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు (అయ్యప్ప స్వాములు) మహా పడిపూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజను నిర్వహించారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వాముల తో పాటు మంచన్ పల్లి గ్రామానికి చెందిన సాధారణ ప్రజలు సైతం ఈ మహా పడిపూజ లో పాల్గొని మణికంఠుడిని దర్శించుకున్నారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజకు హాజరైన వందలాది మంది అయ్యప్ప స్వాముల తో పాటు సామాన్య భక్తులకు అయ్యప్ప మాలధారణతో కఠోర దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాముల అయ్యప్ప స్వాములు ఎన్నో కఠోర దీక్షలతో మణికంఠుడి దర్శనానికి వెళ్తారని, ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వాముల దీక్షలు ముగిసే వరకు హరిహర సుతుడి ఆశీస్సులు అయ్యప్ప స్వాములకు లభించాలని కోరుకుంటున్నట్లు ఈశ్వర్ జీ ప్రకటించారు. మరోవైపు 18వ ఏట అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా పూర్తి చేసుకున్న అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్, అయ్యప్ప భక్తులు కొండ రెడ్డి విష్ణుమూర్తి, శ్రీను, వడ్ల విట్టల్ చారి, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, కిరణ్ గుప్తా, గోపాల్ నాయక్, ఉమేష్ గౌడ్, మంచన్పల్లి అయ్యప్ప భక్తులు రాఘవేందర్ గౌడ్, అంజయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, భాస్కర్ గౌడ్, నవీన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పవన్ కుమార్, రమేష్, నరేందర్, ప్రణవ్ గౌడ్, నరసింహ, కుమార్, శశికాంత్, అశోక్, వెంకటేష్, వినోద్, శివుడు, మల్లేష్, బాల్రాజ్, రాజు, శేఖర్, భరత్, శివ, శివకుమార్, శ్రీధర్, సాయి కిరణ్, చంద్రకాంత్, రాజేష్, శ్రీనివాస్, రోహిత్, వెంకట్ రెడ్డి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.




# కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి: మండల నాయకురాలు మహేశ్వరి



కొల్లాపూర్ డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 4 రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని, అనుమతి కోరుతూ పి హెచ్ సి డాక్టర్ నాగరాజుకి పాన్గల్ మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మహేశ్వరి, లక్ష్మి, రేణుక, కవిత, నాగమణి ప్రమీలలు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకురాలు మహేశ్వరి మాట్లాడుతూ...ఆశాలకు లెప్రసీ,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా మొండిగా ఉంది. ఎగ్గొట్టాలని చూస్తుంది. దీనికి వ్యతిరేకంగా పెండింగ్ సర్వే డబ్బులు చెల్లించాలని, చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని, ఫిక్స్ వేతనం రూ.18,000 లు నిర్ణయించాలని కోరుతూ డిసెంబర్ 4న కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందని. 19 రకాల డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తల సోదరీమణులు అందరు కూడా మద్రికుంట పాల కేంద్రం దగ్గరికి రావాలని కోరారు.

# కొర్లబోడు తండాలో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్



ఖమ్మం (నగర నిజం ప్రతినిది) రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలు గా పెండింగ్లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణాన్ని గౌరవనీయులు తెలంగాణ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారు చర్వ తీసుకుని 23 లక్షల అంతర్గత సిసి రోడ్లను మంజూరు చేశారు. వారికి కొర్లబోడు తండా గ్రామ ప్రజానీకం కృతజ్ఞతలు తెలిపారు మరియు జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పొచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ కొటేష్ నాయక్,రఘునాథ్ పాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా చిన్నయ్య నాయక్, ధరవత్ భద్రు, బానోత్ భీమ్లా నాయక్, భూక్యా క్రిష్ణ, భూక్యా వేంగల్, దరావత్ క్రిష్ణ, మాల్సూర్,రాజా,

# శ్రీ బీరప్ప స్వామి దేవత ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న కోనరాజశేఖర్

**లివెంకటాయపల్లి శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**



డిసెంబర్ 06,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో నూతనంగా శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో నిర్మించారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామి,సుబ్రహ్మణ్య స్వామి,నంది విగ్రహాలు మరియు ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేశారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం రోజు ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కోన రాజశేఖర్. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

# ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాటయోధుడు అంబేద్కర్

**పీడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు**

**ఆధునిక వ్యవస్థకు అంబేద్కరి జాన్ని జోడించాలి**

**ఆధునిక యుగ కర్త అంబేద్కర్ను నేటి తరం మార్గదర్శకులుగా స్వీకరించాలి**

**సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 నగర నిజం: ప్రపంచంలోని పిడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ పరిధిలో సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆమె కొన్ని విషయాలు మాట్లాడారు. స్వాతంత్రానంతరం చాలా కాలం వరకు అంబేద్కర్ను సమాజం మరిచిపోయిందని. సుమారు మూడు దశాబ్దాల నుండి మాత్రమే అంబేద్కర్ గురించిన స్పృహ సోయి అనేక రాజకీయ పార్టీలు,ఆలోచనాపరులకు ప్రారంభమైనదనేది నగ్న సత్యం. బుద్ధి జీవులు మేధావులకు కూడా ఆ మధ్యకాలంలో వచ్చిన కొంత గ్యాప్ అంబేద్కర్ జీవన సరళిని, సైతాంతిక పునాదిని అధ్యయనం చేసి అవగాహన చేసుకోవడానికి వీలు కాకపోవడంతో ఎంతో నష్టం జరిగింది. ఆధునిక సమాజ%శీ% ఆలస్యంగానైనా అంబేద్కర్ ను గుర్తించిన తర్వాత కూడా ఆయన దళితులకు చెందిన వాడు మాత్రమేనని , దళితుల అభ్యున్నతి కోసమే పనిచేసినవాడు కనుక అందరివాడు కాదు అనే ఒక దుర్మార్గమైన భావన సమాజంలో బలంగా నాటుకుపోయిందని గత రెండు దశాబ్దాలకు పైగా అంబేద్కర్ మీద జరిగిన చర్చలు, ప్రసంగాలు, విగ్రహాల స్థాపన సందర్భంగా సెమినార్లు, పత్రికల్లో అనేక కథనాలు, వ్యాసాలు, చర్చ గోష్టు ల కారణంగా కొంత సమాజంలో అంబేద్కర్ గురించిన చైతన్యం కార్యరూపం దాల్చిన మాట వాస్తవం మారిందన్నారు. అయినప్పటికీ ఇంకను ఆయన చేసిన కృషి సమాజం మొత్తానికి సంబంధించినదని, కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదుఅని, అణువణువునా ఆయన యొక్క కృషి పాత్ర భాగస్వామ్యము ఆలోచన ఉన్నది అనే అభిప్రాయాన్ని సమాజం దృష్టికి మనం తీసుకువెళ్లడానికి ఇన్ని దశాబ్దాలు పడుతున్నది అంటే ఈ దేశంలో కులం ఎంత బలవత్తరమైనదో దళిత జాతికి చెందినటువంటి అంబేద్కర్ను అందరివానిగా చర్చించటానికి ఎంత కష్టమో మనం అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ క్రమంలోనే ఆయన ఇ జాన్ని, సిద్ధాంత ప్రాతిపదికను, భారతదేశ విభిన్న రంగాలకు సంబంధించిన తాత్వికతను అర్థం చేసుకోవడం ద్వారా ఆయనను అందరివానిగా చేసే బలమైన కృషి జరుగుతుందన్నారు. మరింత జరగవలసిన అవసరం కూడాఉందన్నారు.

**అంబేద్కర్ ఇజం అంటే భారతదేశం గురించిన ఆయన ఆలోచనలే**

ఆయన ఆలోచనల పునాదిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడి భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నాటుకు పోవడానికి కారణమైందన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఆయన ఆలోచనలు, ప్రయత్నాలు, అర్థశాస్త్ర అధ్యయనము ద్వారా పొందిన జ్ఞానము ఎంతోతో తోడ్పడిందన్నారు. అది సర్వ మానవాళికి సంబంధించిన అంశం కాదా? ఎంఏ ఎకనామిక్స్ పూర్తి చేయడంతో పాటు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పిహెచ్డిని పొందిన తర్వాత అర్థశాస్త్రంలో ఆయన ప్రతిభను నేటితరం మరింతగా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. 1927– 28 ప్రాంతంలోనే అంబేద్కర్ వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని, పారిశ్రామికీకరణతో ఆర్థిక వ్యవస్థలో రావలసిన మార్పుల గురించి ప్రస్తావించిన విషయం చాలామందికి తెలియకపోవడం వలన ఆయన కేవలం రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే పరిమితం కావడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, చారిత్రక, సాంస్కృతిక స్థితిగతుల పైన సమగ్ర అవగాహన కలిగి భవిష్యత్తును దర్శించిన దార్శనికునిగా తత్వవేత్తగా ఎదిగిన అంబేద్కర్ ను భారతదేశాన్ని ఆధునిక పరిజ్ఞానంతో,పారిశ్రామిక, వ్యవసాయ,నూతన నాగరికత గల దేశంగా చూడాలని ఆకాంక్షించిన వ్యక్తిగా మనము గుర్తించాలన్నారు. అంబేద్కర్ ఆలోచనలు , ఆశయాలు, ఆకాంక్షలు, తాత్వికతను నేటితరానికి అందించే కృషి జరగాలని వివరించారు. అదే సందర్భంలో భారతదేశ పునర్నిర్మాణానికి యువత అంకితమై పని చేసే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉన్నది. "అసమానతలు అంతరాలను నిర్మూలించి సమ సమాజాన్ని స్థాపించే దిశగా కృషి చేసే మార్బిజానికి– తోడుగా కుల వ్యవస్థతో అతలాకుతలమైన భారతదేశంలో నూతన సామాజిక రాజకీయ మానవీయ విలువలను అంబేద్కరిజం పేరుతో అన్వయించడం ద్వారా కుల నిర్మూలన అంతరాల నిర్మూలన సాధ్యమవుతుందని ఆమె అన్నారు. నమ్మిన మేధావులు గత దశాబ్ద కాలంగా ఈ దేశంలో లాల్ నీల్ ఏకం కావాలని పిలుపునివ్వడం ఆ వైపుగా వామపక్షాలుఅంబేద్కరి జాన్ని గౌరవించి ఆచరించే సంఘాలు కలిసి పని చేయడాన్ని మనం కొంతవరకు గమనించవచ్చు అని అన్నారు. ఎందుకు ఆయన భారత దేశ యుగకర్త?రాజకీయ పార్టీలు గత మూడున్నర దశాబ్దాలకు పైగా అంబేద్కర్ను ఆలోచించకుండా ప్రస్తావించకుండా పూల మాలలు వేయకుండా తమ ఉనికి లేదు అనే స్థితికి వచ్చినాయంటే భారతదేశ రాజకీయాలలో, సామాజిక జీవితంలో, స్వాతంత్రానంతర పరిస్థితులు, రాజ్యాంగ నిర్మాణము, మానవ హక్కుల కృషిలో అంబేద్కర్ పోషించిన గొప్ప పాత్రను గుర్తించడం వల్లనే సాధ్యమైంది అన్నారు. ఇప్పటికీ అంబేద్కర్ను అవమానించి నిరాకరించి ఆయన ఆలోచనలను అస్థిర పరచాలనే వ్యక్తులు రాజకీయ పార్టీలు లేకపోలేదు. కానీ కొంత ఆలస్యంగా నైనా ఆయన భారతదేశ సామాజిక రాజకీయ రంగానికి చేసిన కృషిని గుర్తిస్తున్న కారణంగా భారతదేశ యుగ కర్తగా ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించిన విజ్ఞాన వేత్తగా గుర్తించబడిన విషయం తెలుసు. అందుకు ప్రతిగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీని అంతర్జాతీయ విజ్ఞాన దినోత్సవం గా జరుపుకోవడం అంటే నిజంగా మనలను మనం గౌరవించుకోవడమే....అంబేద్కర్ ను ప్రపంచం కూడా గుర్తించి గౌరవించడమే అవుతుంది. విభిన్న భౌగోళిక జాతులు, మతాలు, భాషలు కులాలు, ప్రాంతాలు , ఇతర అంశాలతో కూడుకున్న భారతదేశం సమాఖ్య రాజ్యాంగా లౌకికత్వాన్ని అమలు చేసే దేశంగా విలసిల్లాలని అంబేద్కర్ ఆశించి ఆ మేరకు రాజ్యాంగంలో అనేక ఏర్పాట్లు చేసినాడన్నారు. అవినీతి, వ్యక్తి ఆరాధన, నిర్లక్ష్యానికి తావు లేకుండా కృషి చేసినప్పటికీ రాజకీయ పార్టీల నిర్లక్ష్యం అధికార దాహం వలన పేద వర్గాలు , ఆదివాసీలు, అట్టడుగు వర్గాలు, దళిత జాతుల హక్కులు అణచివేయబడుతూనే వున్నాయి. ఆ వర్గాలు నిర్బంధానికి గురవుతున్న విషయం కూడా మనకు తెలిసిందే అన్నారు. ఇక్కడే పాలకులు రాజకీయ పరిస్థితులను అణచివేయబడిన వర్గాల అభివృద్ధిని జోడించి సమున్నతమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా అంబేద్కర్ ఆలోచనకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ఇక ఆయన ఎందుకు అందరివాడు అని చెప్పడానికి వేల అంశాలు ఉన్నప్పటికీ కావాలని కుట్ర జర్గుతూనే వున్నదని ఆమె వివరించారు. ప్రపంచవ్యాప్తంగా కొలంబియా, హార్వర్డ్, ఆక్స్ఫర్డ్ వంటి ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయాలలో అంబేద్కర్ మీద జరిగిన పరిశోధన భారతదేశంలో జరగలేదంటే అతిశయోక్తి కాదని ఆమె అన్నారు. ఇప్పటికీ అందరి వాడిగా గుర్తించకపోవడం వెనుక ఉన్న అంశం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అయితే ఇటీవల కాలంలో దేశంలోని ఇతర దేశాలలోని విశ్వవిద్యాలయాలలో అంబేద్కర్ పరిశోధనా కేంద్రాలు తగినన్ని నిధులు ఇచ్చి ప్రోత్సహించడంతోపాటు నిర్వహించడం ద్వారా ఆయన రచనలలోని ఆర్థిక సామాజిక మూలాలు వెలుగు చూ స్తున్నట్లు మనం గ్రహించవచ్చు అన్నారు. వివిధ సందర్భములలో ఆయన నడిపిన పత్రికలు, నిర్మించిన సంస్థలు, రాజకీయ పార్టీలు, వెలుగు చూసిన ప్రణాళికలు వంటి అంశాల పైన ఆధునిక యువత దృష్టి సారించడం ద్వారా అదే స్థాయిలో ప్రభుత్వం పరిశీలనకు అవకాశాలు కల్పించడం ద్వారా అంబేద్కర్ యొక్క ఆలోచన ధోరణిని నేటి తరాలతో పాటు రేపటి తరానికి కూడా అందించడానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. "ముఖ్యంగా దేశంలోని భూమిని,పరిశ్రమలను పెట్టుబడిదారీ వర్గం చేతిలో ఉంచకూడదని జాతీయం చేయాలని ఆయన సూచించడంతోపాటు దళిత బహుజన మైనారిటీలు రాజకీయ అధికార సాధన దిశగా కృషి చేయాలని కూడా అందుకు తమ ఓటు హక్కును ఆయుధంగా ఉపయోగించుకోవాలని చేసిన సూచన ఇటీవల ఎన్నికల సందర్భంలో విస్తృతంగా ప్రచారం అవుతున్న విషయాన్ని కాదనలేము". అంబేద్కర్ జీవించి మరణించిన తర్వాత ఆయన ఆలోచనల ద్వారా ప్రభావితమైనటువంటి పరిపాలన, రాజకీయ ఆర్థిక సామాజిక వ్యవస్థల స్వరూపాన్ని మనం దగ్గరగా అధ్యయనం చేసినట్లయితే ఆయనకు ముందున్న భారతదేశం కంటే తర్వాత భారతదేశ పాలనలో మెరుగైన పరిస్థితులను, నూతన విలువలను, ఆలోచనలను చూడవచ్చుఅన్నారు. అదంతా ఆయన తర్వాత తరం పరిశీలించి పరిశోధించి సమాజానికి ఆ కృషిని అందించడం వల్లనే సాధ్యమైనదని ఆమె అన్నారు. ఆకృషిని యువత కూడా కొనసాగించాలి. అందుకే ఆయన భారత దేశపు యుగకర్త.... భవిష్యత్తును ముందుగానే ఊహించి దర్శించినటువంటి దార్శనికుడు. అయితే 1956 డిసెంబర్ 6 తేదీన ఆయన మరణం వెనుక వున్న మిస్టరీ చిక్కుముడి ఇప్పటికీ వీడలేదని విచారణ ఆలస్యంగా నిర్వహించినా దానిని ఎవరు బయట పెట్టలేదన్నారు.

**అంబేద్కర్ వర్ధంతి వ్యాసకర్త ఉషారాణి**


# విద్యార్థుల ప్రతిభను ప్రయోగాలతో వెలుగులోకి తీసుకురావాలి: జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూలు జిల్లా డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను పరిశోధన, పరిశీలన, ప్రయోగాత్మక, సామర్థ్యాలను వెలికితీయడానికి భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు నూతన డిఇఓ రమేష్ కుమార్ ను కలిసి ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడు నాగరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా డిఇఓ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అమలుపరుస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... భవిష్యత్తు నిర్మాణంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రభుత్వ పాఠశాలాల విద్యార్థులు రాణించేలా గ్రామీణ ప్రాంత ఉన్నత పాఠశాలల నుండే విద్యార్థుల ప్రతిభను గుర్తించి, మెరుగైన సలహాలు సూచనలు అందించి భావి శాస్త్రవేత్తలుగా రాణించేందుకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అందుకు అనుగుణంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ఫోరం సభ్యులు జహీర్, నిరంజన్, గోపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి సెక్టోరల్ అధికారిని శోభారాణి జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జిల్లాలో సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి: అదనపు కలెక్టర్ దేవ సహాయం




నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్' క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. శుక్రవారం సీఎం కప్ పోటీల సన్నద్ధతపై జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ఈ నెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్‌కి సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామీణ స్థాయి క్రీడలను బలోపేతం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారన్నారు. గ్రామ, మండల స్థాయి క్రీడలను తప్పనిసరిగా క్రీడా మైదానాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కావలసిన ఏర్పాట్లను చేయాలని డిపిఓను ఆదేశించారు. క్రీడల నిర్వహణాకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో వినియోగించుకునే వెసులుబాటును కల్పించాలని డిఈఓకు సూచించారు.జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలను నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ లలో నిర్వహించే ఆయా క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో చేయించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిల్లో 36 క్రీడా అంశాల్లో పోటీలు ఉంటాయని డీవైఎస్‌వో సీతారాం నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో రమేష్ కుమార్ జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్ నాగర్ కర్నూల్ మునిసిపల్ కమిషనర్ నరేష్ కుమార్, పాఠశాల క్రీడల నిర్వహణ కార్యదర్శి పాండు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ అమరేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అంబేద్కర్ సూచించిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, డిపిఓ రామ్మోహన్రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్ చిన్న కిష్టయ్య, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయన ఆశయాల ప్రకారం అందరూ నడవాలి మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ డిసెంబర్ 6 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# జినుగుర్తి మోడల్ స్కూల్ లో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. బీబీ జాన్...**




నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 6:వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని తెలంగాణ జినుగుర్తి మోడల్ స్కూల్ లో జినుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. బిబి జాన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుంచి 8 వరకు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీబీ జాన్, సూపర్‌వైజర్ సుదర్శన్, సత్యనారాయణ ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం కరుణశీల, అటెండర్ మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలు

**ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం , జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో**




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 6,(నగర నిజం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం మరియు జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంలో అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాకని బిక్షపతి, గుంద్ర నర్సింలు, నర్సి చంద్రయ్య, గజ్వేల్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదిగాని శివులు, చిత్ర ఆర్ట్స్ నరసింహులు, డాకని దత్తయ్య,నర్సి స్వామి, గజ్వేల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ టౌన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలువేరి కుంకుమ రాణి ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 6(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గజ్వేల్ టౌన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలువేరి కుంకుమ రాణి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఆలేటి సుమతి. గజ్వేల్ టౌన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మంతూరి మమత, గజ్వేల్ టౌన్ మహిళా మోర్చా కార్యదర్శి చింతసరిత , తదితరులు పాల్గొనడం జరిగింది

# పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్ ,6,(నగర నిజం): బేగంపేట గ్రామంలోని నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం, పద్మారెడ్డి, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు పంజా రవి, పంజా మహేందర్, పంజా బాబు, పాతూరి భూపాల్ రెడ్డి, షేర్ పల్లి స్వామి,ఉత్తమ్ నరేష్, కూతురి చందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక నియోజకవర్గం, డిసెంబర్ 6,(నగర నిజం):: మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ కు ఇటీవలె ఎన్నికలు నిర్వహించారు. బుధవారం ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ , దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేముద్దీన్ దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ , దాసరి ప్రఫుల్, జనరల్ సెక్రెటరీ బొల్ల ప్రశాంత్ దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండలల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, శాలువా, బొకేలతో సన్మానించి అభినందించారు. నూతన కమిటీ యువజనులు నిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఘువివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్, శంషాబాద్‌లో గులాబీ నేతల ముందస్తు అరెస్ట్

**మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టు పై శంషాబాద్, రాజేంద్రనగర్ లో భగ్గుమన్న గులాబీ నేతలు**

**బీఆర్ఎస్ నేతలు పోరెడ్డి ధర్మారెడ్డి, మంచర్ల చిరంజీవి, చిన్న గండు రాజేందర్, హనుమంతు ముదిరాజ్ సహా పలువురు తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు**

**నేతలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు**



రాజేంద్రనగర్, డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టు పట్ల రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గులాబీ శ్రేణులు భగ్గుమన్నాయి. అక్రమ అరెస్టులు, పోలీసుల తప్పుడు కేసులను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగడంతో పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు తెల్లవారుజామునే రంగంలోకి దిగిన పోలీసులు....బీఆర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు మంచర్ల చిరంజీవి అలియాస్ చిన్న, ప్రీతం రాజ్, నవీన్ కుమార్, కవేలి గూడెం గిరిబాబు, బండ్ల నరేందర్,రవీందర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కట్టెలమండి గౌతం, శేఖర్ యాదవ్, శివ తదితరులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తెల్లవారుజామునుండే గులాబీ నేతల ఇంటిముందు వాలిపోయిన పోలీసులు... నేతలు బయటికి కాలు కదపకుండా కట్టడి చేశారు.



**అరెస్టుల పట్ల బగ్గుమన్న పోరెడ్డి ధర్మారెడ్డి**

మరోవైపు బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడంపై ఆ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నందువల్లనే గులాబీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులను నిలిపివేయకపోతే ఆందోళన తప్పదని ధర్మారెడ్డి హెచ్చరించారు. మరోవైపు పోలీసుల అక్రమ అరెస్టులతో తాము వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన తేచి చెప్పారు.



**శంషాబాద్ లో గులాబీ నేతల ముందస్తు అరెస్ట్**

మరోవైపు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ మేరకు గులాబీ నేతలు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు చిన్న గండు రాజేందర్, వెంకట్ రెడ్డి, వీరమల్లు హనుమంతు ముదిరాజ్ ను ముందస్తుగా అరెస్టు చేసిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు... వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం అరెస్టు చేసిన నేతలను సాయంత్రం వ్యక్తిగత పూచికత్తు పై విడుదల చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి




దుబ్బాక మండలం , డిసెంబర్ , 6,(నవరనిజం): చేరువాపూర్ గ్రామానికి చెందిన విలేకరి మూర్తి నరేష్ రెడ్డి తమ్ముడు సురేష్ రెడ్డి–రాదిక ల వివాహానికి సిద్దిపేటలోని పెద్దమ్మ దేవాలయ ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో వారితోపాటు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,బాల్తే వెంకటేశం, పద్మా రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గం, డిసెంబర్, 6,(నగర నిజం): పెద్ద మాసన్ పల్లి గ్రామానికి చెందిన పన్యల వెంకటేశ్వర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట-భూంపల్లి మండలం, డిసెంబర్ , 6,(నగర నిజం): పోతారెడ్డి పేట గ్రామానికి చెందిన బండి సంతోష్ కుమార్ గౌడ్ చెల్లెలు రేఖ-ఉదయ్ కుమార్ గౌడ్ ల వివాహానికి ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . వారితోపాటు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మాజీ టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేడూరి దయాకర్ రెడ్డి, పోతారెడ్డి పేట మాజీ సర్పంచ్ దమ్మ గోని అంజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ఆశ గౌడ్, బాల్తే వెంకటేశం, పద్మా రెడ్డి,ఉత్తమ్ నరేష్, వేల్పుల యాదగిరి ముదిరాజ్, కూతురి చందు, పర్స నర్సింలు, ఎర్రోళ్ల బాలనర్స్, గంగారం తదితరులు పాల్గొన్నారు

## నేడు గుమ్ముకులకు పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి రాక


**ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి**



నారాయణపేట,డిసెంబర్ 6, ( నగర నిజం ):ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారు పాల్గొనే కార్యక్రమాల వివరాలు. ఉదయం 09:00 గంటలకు ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామంలో లో సీఎం కప్ 2024 పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారంఉదయం 09:30 గంటలకు ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామానికి పేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ధన్వడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో కడపరాయ ఆలయం దగ్గర సీసీ రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం.ఉదయం 10:00 గంటలకు నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో లో సీఎం కప్ 2024 పోటీలప్రారంభోత్సవకార్యక్రమం.ఉదయం 11:00 గంటలకు నారాయణపేట మున్సిపాలిటీలో అమృత్ పథకం కింద మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం.ఉదయం 11:30 గంటలకు నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో అర్బన్ మెప్మా ఆధ్వర్యంలో మహిళా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం.ఉదయం 11:45 గంటలకు నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో కొత్త ట్రాక్టర్లను జెండా ఊపి ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 12:00 గంటలకు నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం.మధ్యాహ్నం 12:30 గంటలకు నారాయణపేట పట్టణం తెలంగాణ రోడ్డు రవాణా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపోలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం.మధ్యాహ్నం 01:30 గంటలకు నారాయణపేట పట్టణంలో బీసీ కాలనీలో మున్సిపల్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం.మధ్యాహ్నం 02:00 గంటలకు నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నివాస భవన ప్రారంభోత్సవకార్యక్రమం.మధ్యాహ్నం 03:00 గంటలకు కోయిలకొండ మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం. కావున ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుచున్నాము.

## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి - ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ

**శంషాబాద్ మండలం లో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించిన చిలకమర్రి నరసింహ, గులాబీ నేతలు దిద్యాల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు, గౌస్ పాషా**



రాజేంద్రనగర్, డిసెంబర్ 6(నగరనిజం ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న దివంగత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా దేశానికి మార్గ నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. శుక్రవారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శంషాబాద్ మండలంలో అంబేద్కర్ విగ్రహానికి చిలకమర్రి నరసింహ తో పాటు బీఆర్ఎస్ సీనియర్ దిద్యాల శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు, శంషాబాద్ మండల్ కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చిలకమర్రి నరసింహ... భారతరత్న అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి యువత కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. మహనీయుడు చూపిన బాటలో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిలకమర్రి సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**మౌర్య అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు పెర్క పరశు రాములు ఆధ్వర్యంలో**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,6,(నగర నిజం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మన ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ మౌర్య సంఘం అధ్యక్షులు పెర్క పరశురాములు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ మౌర్య సంఘం ఉపాధ్యక్షులు పేర్క బాలయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల బాబు, కోశాధికారి తాడెం వెంకటేష్, కుల సభ్యులు రాయపోలు పరశురాములు, కొడిమల్ల శ్రీనివాస్, పేర్క నాగరాజు, బత్తుల మహేందర్, బత్తుల కనకయ్య, కొడిమల్ల ప్రసాద్, కొలుపుల నాగార్జున, ఎర్ర శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది

## బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన మండల విద్యాధికారి



రాయికోడ్ డిసెంబర్,6 నగర నిజం రిపోర్టర్ శ్రీను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా రాయికోడ్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాయికోడ్ మండల ఎం,ఈ,ఓ అంజయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత అన్నారు.అంతే కాకుండా ఏళ్ల క్రితమే భారత దేశ గొప్పతనాన్ని నలుదిశలా చాటేందుకు ప్రయత్నించిన మహా మనిషి అంబేద్కర్ అన్నారు.దేశములో మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో సమాన హక్కులను,సమానత్వాన్ని పొందుపరిచారు అన్నారు. అదే విధంగా బహుజనుల హక్కులను కాలరాయకుండ బహుజనుల రక్షణకై నిరంతరం పోరాడిన మహనీయుడు అని కొనియాడాడు మహిళల కోసం హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఆమోదం కాలేదని ఆయన మంత్రి పదవికి రాజీనామా పెట్టిన మహోన్నతమైన వ్యక్తిగా యావత్ భారత దేశ ప్రజల గుండెలో స్థిరస్తాయిగా స్థానాన్ని సంపాదించుకున్న మహా మేధావి భారత రాజ్యాంగంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి రాజ్యాంగంలో ప్రతి అంశాన్ని పొందుపరిచిన భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన మహా వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమములో రాయికోడ్ మండల మాల మహానీయుల సంఘ అధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షులు విట్టల్, ప్రధాన కార్యదర్శి దుర్గారామ్, శ్రీను,పాండు,నాగరాజ్, నరసింహులు, గణేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుగారిపై అక్రమ కేసు పెట్టడం పై తీవ్రంగా ఖండించిన యువ నాయకులు షేక్ సోహెల్



నగర నిజం డిసెంబర్ 6 నగర నిజం రిపోర్టర్ శ్రీనుమాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు గారిపై అక్రమ కేసు నమోదు చేయడం అప్రజాస్వామీకం అని ఝరాసంగం మండల బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు షేక్ సోహెల్ ఒక ప్రకటలో పేర్కొన్నారు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది అని కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుట్లకు భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే హరీష్ రావు పై కేసు పెట్టిందని ఎన్ని కేసులు పెట్టిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు అయ్యేవరకు మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని ప్రజలు మిమ్మల్ని శిక్షించడం ఖాయం అని పేర్కొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా

**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో**
**గజ్వేల్ వైశ్య మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**
**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 6,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, గాడి పల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, గంగిశెట్టి రాజు, సురేష్, డప్పు గణేష్, శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి



మేడ్చల్, డిసెంబర్ 06 ( నగర నిజం ) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం లింగాపూర్ మాజీ సర్పంచి బైరి లక్ష్మీ సంజీవయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బైరీ లక్ష్మీ సంజీవయ్య మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు బాబాసాహెబ్ అంబేద్కర్ సమాన హక్కులు కల్పించాలని అన్నారు. అణిచివేతకు గురైన జాతుల నుండి ఉద్భవించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, తదితరులువివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE